ఆయుధాలతో తిరుగుతున్న యువకుడు అరెస్ట్

మలక్ పేట, ఫిబ్రవరి 15: ఆయుధాలతో సంచరిస్తున్న యువకుడిని చాదర్ ఘాట్ పోలీసులు అరెస్టు చేసి, ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ భరత్ కుమార్ కథనం ప్రకారం.. శుక్రవారం చాదర్ ఘాట్ పోలీసులు పాత మలక్ పేట డివిజన్‌లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, వాటర్ ట్యాంక్ వద్ద మహ్మద్ ఇమ్రాన్ అలియాస్ టక్లా ఇమ్రాన్ అనే యువకుడు అనుమానాస్పదంగా సంచరిస్తూ పోలీసుల వాహనాన్ని చూసి పారిపోయేందుకు యత్నించాడు. అనుమానం వచ్చిన పోలీసులు యువకుడిని అదుపులోకి తీసుకొని విచారించగా, అతడి వద్ద పౌచ్‌లో చాకు దొరికింది. దీంతో ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు యువకుడి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కేసును ఎస్ఐ భరత్ కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

రైతులపై ప్రభుత్వం వివక్ష

కందుకూరు, ఫిబ్రవరి,15: ప్రభుత్వం రైతులపై వివక్ష చూపిస్తుందని మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సామ ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 18న రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న రైతు దీక్షను విజయవంతం చేయాలని ఆయన కోరారు. మండలం నుంచి పెద్ద ఎత్తున రైతులు తరలిరావాలని కోరారు. రైతు దీక్షకు కేటీఆర్ వస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఆచరణలో అమలు కానీ హామీలు ఇచ్చి రైతులను మోసం చేసిందని తెలిపారు. రుణమాఫీ, రైతుబంధు రైతులకు ఇవ్వడంలో పచ్చి మోసం చేసిందని వివరించారు. రైతులకు అన్ని విధాలుగా అన్యాయం చేసిందని వివరించారు. కేటీఆర్‌కు మండల కేంద్రంలో భారీ ఎత్తున స్వాగతం పలికి కందుకూరు నుంచి ఆమనగల్లు వరకు ర్యాలీగా తీసుకువెళ్లాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ వాగ్దానాలను తుంగలో తొక్కిందన్నారు. ప్రజల నుంచి కాంగ్రెస్ పార్టీకి వస్తున్న వ్యతిరేకతను చూసి స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించకుండా దాట వేస్తుందని వివరించారు. ప్రభుత్వం వాగ్దానాలను అమలు చేసి పాలనపై దృష్టి పెట్టి న్యాయం చేయాలని కోరారు.

పనుల్లో వేగం పెంచాలి

మ్యాన్‌హోల్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ అరుణ

సైదాబాద్ ఫిబ్రవరి 15: సైదాబాద్ శంకేశ్వ బజార్ లోని మ్యాన్‌హోళ్ల నిర్మాణ పనులను శనివారం డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బస్తీవాసులకు ఇబ్బందులు కలుగకుండా మ్యాన్‌హోళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ శ్రవణ్ కుమార్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ మనోహర్, శ్రీనివాస్, చంద్రయ్య, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్

- తండాలను గ్రామ పంచాయతీలు చేసిన ఘనత కేసీఆర్‌దే
- సేవాలాల్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మిథిలానగర్‌లో సేవాలాల్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, ఫిబ్రవరి 16: సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలోని ఉప్పు గడ్డ తండా, లెనిన్ నగర్, మీర్‌పేటలో నిర్వహించిన సేవాలాల్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు. సేవాలాల్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. గిరిజన సంఘాల నాయకులు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని గిరిజన వస్త్ర అలంకరణలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని అన్నారు. గిరిజన తండాలను గిరిజనులే పాలించుకునే విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంచడానికి బంజారాహిల్స్‌లో గిరిజన భవనం ఏర్పాటు చేశామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే గిరిజనులకు న్యాయం జరిగిందన్నారు. గిరిజన గురుకులాలను ఏర్పాటు చేసి వారి పిల్లలకు నాణ్యమైన విద్యను అందించామన్నారు. గిరిజనుల బాధలు చూసిన తర్వాత కేసీఆర్ గిరిజన సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. మహేశ్వరంలో కోటి రూపాయలతో దేవాలయాన్ని నిర్మించామన్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లెనిన్ నగర్, సత్య సాయి నగర్ సేవాలాల్ భవనం కోసం స్థలం కేటాయించామన్నారు. సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ దుర్గ, మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు అనిల్ కుమార్ యాదవ్, లావణ్య బీరప్ప, అర్కల భూపాల్ రెడ్డి, రవి నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీను నాయక్ పాల్గొన్నారు.

అధికారికంగా నిర్వహించాలి..

కందుకూరు: ప్రభుత్వం సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కాటోతు దేవిలాల్ నాయక్ కోరారు. దార్శనికుడిగా, వైతాళికుడిగా, ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచిపోయిన సేవాలాల్ మహారాజ్ అని తెలిపారు. శనివారం మండల పరిధిలోని గుమ్మడవెల్లి తండాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బంజారాల్లో సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక చైతన్యాన్ని, దేశభక్తిని నింపిన మహనీయుడు సంత్ సేవాలాల్ అన్నారు. సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం అన్ని వర్గాలకు ఆదర్శం కావాలని పిలుపునిచ్చారు. సంతు సేవాలాల్ దేవాలయ నిర్మాణం కోసం సహకరించాలని కోరారు . కార్యక్రమంలో భీమ్లా నాయక్ ,లాలూ నాయక్ ,రాజు నాయక్, నాగేశ్ నాయక్ ,రవి నాయక్ ,గోపీనాయక్, దర్శన్ గౌడ్, శ్రీశైలం గౌడ్ ,మల్లేశ్ గౌడ్ శారద, హరి లాల్ నాయక్ ,శ్రీకాంత్ నాయక్ ,సురేశ్ నాయక్, శంకర్ నాయక్ ,తేజ నాయక్ ,కిరణ్ నాయక్ ,గోవర్ధన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

ఎల్బీనగర్ రింగ్ రోడ్డులో..

మన్సూరాబాద్: బంజారా సంఘం ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో శనివారం ఎల్బీనగర్ రింగ్ రోడ్డులో సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. దీంతో పాటు మహాభోగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బంజారా ఆరాధ్య దైవం శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ప్రతి సంవత్సరం ప్రభుత్వ పరంగా నిర్వహించాలని సంఘ ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, నాయకులు మామిడి రామచందర్, రమావత్ రవి నాయక్, రవి కుమార్, శ్రీధర్ నాయక్, రాములు నాయక్, గోపి నాయక్, శోభమ్మ, యాదమ్మ, శివకుమార్, రెడ్యానాయక్, జబ్బర్ నాయక్, దేవా నాయక్, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో మహాభోగ్ నిర్వహిస్తున్న నాయకులు

డ్రమ్స్ కొడుతున్న
మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

గుమ్మడవెల్లిలో సేవాలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న దేవీలాల్ నాయక్

బీసీ బిల్లును వెంటనే ప్రవేశపెట్టాలి

జ్యోతిరావు పూలే విగ్రహానికి
నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కవిత

మన్సూరాబాద్, ఫిబ్రవరి 15: ఖమ్మంలో నిర్వహిస్తున్న బీసీ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరయ్యేందుకు శనివారం ఉదయం బయలుదేరిన ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మార్గమధ్యలో ఎల్బీనగర్‌లో కార్యకర్తలు, నాయకులతో ముచ్చటించారు. బీఆర్ఎస్ నాయకులు దూగుంట్ల నరేశ్, సల్వా చారి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే, మలిదశ ఉద్యమకారుడు కాసోజు శ్రీకాంతాచారి విగ్రహాలకు ఎమ్మెల్సీ కవిత పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రభుత్వం నాన్చుడు ధోరణిని అవలంభించకుండా బీసీ బిల్లును వెంటనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొల్ల శివశంకర్, పోచబోయిన జగదీశ్ యాదవ్, అలకుంట హరి, రాంకోటి, యాదగిరి, గాలయ్య, సత్యం చారి పాల్గొన్నారు.

దివ్యాగులకు అండగా ఉండాలి

మంలో బీఆర్ఎస్ నాయకుడు కామేశ్‌రెడ్డి, సీనియర్ నాయకులు పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట: దివ్యాంగులకు అండగా ఉండాలని ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి సూచించారు. చేయూత కార్యక్రమంలో భాగంగా జిల్లెలగూడ 38వ డివిజన్ మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్‌కు చెందిన ఆధార్ల రమేశ్ లక్ష్మతికి నాయకుడు దయానంద్ ముదిరాజ్ ఆధ్వర్యంలో దివ్యాంగుల వాహనాన్ని శనివారం అందజేశారు. కార్యక్ర

సమస్యలు పరిష్కరించాలి

నరేందర్ రెడ్డికి వినతిపత్రం
అందజేస్తున్న కార్పొరేటర్ అరుణ

మన్సూరాబాద్, ఫిబ్రవరి 15: బండ్ల గూడ రాజీవ్ స్వగృహ సముదాయాలలోని సహభావన టౌన్‌షిప్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ స్వగృహ జనరల్ మేనేజర్ నరేందర్ రెడ్డికి శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సహభావన టౌన్‌షిప్ ప్రహరీ సరిగ్గా లేకపోవడం వల్ల జంతువులు, క్రిమి కీటకాలు లోనికి ప్రవేశిస్తుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. సహభావన టౌన్‌షిప్ లో ఇండ్లు కొనుగోలు చేసి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ప్రజలకు సెల్లార్ ప్రాంతాన్ని అప్పగించలేదని తెలిపారు. తాగునీటి, డ్రైనేజీ లీకేజీల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఈఈ రవీందర్ రెడ్డి, ఏజీఎం అనిల్ రెడ్డి, టౌన్ షిప్ సభ్యులు మునీందర్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, రాకేశ్ చంద్రశేఖర్, నవీన్ పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య

సైదాబాద్, ఫిబ్రవరి 25: ప్రేమించిన అమ్మాయి కుటుంబ సభ్యుల వేధింపుల కారణంగా యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన సంతోష్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాలెండర్ నగర్ లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..కాలెండర్ నగర్ కు చెందిన మమ్మద్ ఇమ్రాన్ చాంద్రాయణ గుట్ట కు చెందిన ఓ అమ్మాయి ఇద్దరు ప్రేమించుకున్నారు. అమ్మాయి తండ్రి మొహమ్మద్ అబిద్ అలీ కి తెలియటంతో మూడు రోజుల క్రితం ఇమ్రాన్ ఇంటికి వచ్చి పెండ్లి విషయం పై చర్చిద్దామని చెప్పి వెళ్లిపోయాడు.శుక్రవారం చాంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్ లో ఇమ్రాన్ అనే వ్యక్తి తన అమ్మాయిని వేధిస్తున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఇమ్రాన్ ను స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ చేసి ఇంటికి పంపించారు. మన స్తాపానికి గురైన ఇమ్రాన్ ఇంటికి వచ్చి ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తన మృతికి కారణం తాను ప్రేమించిన అమ్మాయి కుటుంబ సభ్యుల పై చర్యలు చేపట్టాలని కోరుతూ నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కుకింగ్ గ్యాస్ వర్కర్స్ మహాసభకు తరలిరావాలి

మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

మాన్సూరాబాద్, ఫిబ్రవరి 15: కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్‌కు కనీస వేతన చట్టాన్ని అమలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షుడు చామకూర రాజు డిమాండ్ చేశారు. ఈ నెల 23న నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న తెలంగాణ కుకింగ్ గ్యాస్ వర్కర్స్ యూనియన్ 5 వ మహాసభ పోస్టర్‌ను శనివారం ఎల్బీనగర్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చామకూర రాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ అనేక సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. గ్యాస్ డీలర్లు వెంటనే వర్కర్స్‌కు ఈఎస్ఐ, పీఎఫ్, ఇన్సూరెన్స్ సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కుకింగ్ గ్యాస్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కుకింగ్ గ్యాస్ వర్కర్స్ మహాసభకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. గ్యాస్ డెలివరీ వర్కర్స్ కు ఐదు లక్షల ఆరోగ్య బీమా, 50 లక్షల ప్రమాద బీమా కల్పించాలని కోరారు. సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేవీ గౌడ్, గోరా శ్యాంసుందర్ గౌడ్, విశ్వనాధుల పుష్పగిరి, మారోజు రామన్న, బొంగు వెంకటేశ్ గౌడ్, బుర్ర చంద్రయ్య, ఎండీ యూనిస్, నర్సింగరావు, అజయ్ రెడ్డి, అశిక్ కుమార్ పాల్గొన్నారు.

ధర్మభిక్షం ఆశయసాధనకు కృషి చేయాలి

నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకుడు శేఖర్ రెడ్డి

మన్సూరాబాద్, ఫిబ్రవరి 15: జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేసిన ప్రజల మనిషి కామ్రేడ్ ధర్మ భిక్షం ఆశయాలకు అనుగుణంగా పయనిస్తామని సీపీఐ ఎల్బీనగర్ నియోజకవర్గం కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి తెలిపారు. మాజీ ఎంపీ బొమ్మ గాని ధర్మభిక్షం జయంతి ఉత్సవాలను శనివారం హయత్ నగర్ మండల సమితి కార్యదర్శి శేషరాజు పల్లి శ్రీదేవి ఆధ్వర్యంలో హయత్ నగర్ లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మూడు పర్యాయాలు శాసనసభ్యుడిగా, రెండుసార్లు పార్లమెంట్ సభ్యుడిగా గెలిచి ప్రజల అభివృద్ధి కోసం పాటుపడ్డాడు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో చురుకుగా పాల్గొంటూ పోరాట దళాలకు మార్గ నిర్దేశం చేస్తూ రహస్య జీవితాన్ని గడిపాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి బొంగు అరుణ్ కుమార్ గౌడ్, ఏఐటీయూసీ ఎల్బీనగర్ నియోజకవర్గం కార్యదర్శి రామావత్ సక్రు నాయక్, ఏఐటీయూసీ హయత్ నగర్ మండల కార్యదర్శి గోల్కొండ నాగరాజు, బీఓసీ కార్యనిర్వహణ అధ్యక్షుడు కృష్ణ, శాఖ కార్యదర్శిలు సౌజన్య, రాధ, ఆదిలక్ష్మి, సుశీల, కవిత, మమత, శ్రీను పాల్గొన్నారు.

ఎల్బీనగర్: సీపీఐ అనుబంధ ప్రజా సంఘాల కార్యాలయం న్యూ నాగోల్ లోని ఎస్ఏ డంగే భవన్‌లో శ్రీ కందుల సుధాకర్ అధ్యక్షతన బొమ్మగాని ధర్మ భిక్షం జయంతిని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి, సీపీఐ మేడ్చల్ జిల్లా నాయకులు, బొడ్డుపల్లి కృష్ణ పాల్గొన్నారు. శ్రీదేవి,మమత, సుశీల, సౌజన్య, మల్లేశ్, శివ, భిక్ష నాయక్ లొకియా జైపాల్ శంకర్ నాయక్ విసరి లాల్ సోమాలియా బిచ్చాలి పాల్గొన్నారు

తల్లీ పిల్లలు అదృశ్యం



కృష్ణవేణి ప్రణతి గణేశ్

మలక్ పేట, ఫిబ్రవరి 15: తల్లీ పిల్లలు అదృశ్యమైన ఘటన మలక్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీపురం కాలనీలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. శ్రీపురం కాలనీలో ఆరు నెలలుగా నివాస ముంటున్న గిరిమోని మహేశ్ కూలీ, అతడి భార్య కృష్ణవేణి గృహిణి. వీరికి కుమారుడు గణేశ్, కుమార్తె ప్రణతి ఉన్నారు. శుక్రవారం ఉదయం గణేశ్ కూలీ పనులకు వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి రాగా భార్యాపిల్లలు కనిపించలేదు. దీంతో ఆందోళనకు గురైన అతడు అన్ని చోట్ల వెతికిన ఆచూకీ లభించక పోవడంతో మలక్ పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ సురేశ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పోగొట్టుకున్న పర్సు అప్పగింత

మహిళకు పర్సును అప్పగిస్తున్న
కానిస్టేబుల్ మమత, హోంగార్డు

మలక్ పేట, ఫిబ్రవరి 15: పోగొట్టుకున్న డబ్బులు, సెల్‌ఫోన్‌ను వెతికి పట్టుకొని తిరిగి మహిళకు అప్పగించిన మలక్ పేట ట్రాఫిక్ కానిస్టేబుల్, హోంగార్డును పలువురు అభినందించారు. మలక్ పేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు చెందిన కానిస్టేబుల్ మమత, హోంగార్డ్ నరసింహారావు ఎగ్జిబిషన్ గ్రౌండ్ మూడో గేటు వద్ద విధులు నిర్వహిస్తుండగా, ఓ మహిళ తన పర్సును పోగొట్టుకొంది. పడిపోయిన పర్సును గమనించిన కానిస్టేబుల్ మమత, హోంగార్డు నరసింహారావు పర్సును తీసుకొని తెరిచి చూడగా అందులో సెల్ ఫోను, డబ్బులు ఉండటంతో మహిళను వెతికి అప్పగించారు. దీంతో పోలీసుల నిజాయితీ, అంకిత భావం పై మహిళ కృతజ్ఞతలు తెలుపగా ఎగ్జిబిషన్ కు వచ్చిన పలువురు వ్యక్తులు అభినందించారు.

స్కూల్ ఫీజుల పెంపుపై ఆందోళన

నిరసన తెలుపుతున్న స్కూల్
పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు

హయత్‌నగర్, ఫిబ్రవరి 15: హయత్‌నగర్‌లోని జీ హైస్కూల్ యాజమాన్యం అకస్మాత్తుగా స్కూల్ ఫీజులు పెంచడాన్ని నిరసిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్కూల్ ఎదుట బైఠాయించి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీ హైస్కూల్‌లో ప్రతి సంవత్సరం 1640 మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. ప్రతి విద్యా సంవత్సరం స్కూల్ యాజమాన్యం ఇష్టానుసారంగా 10 నుంచి 30 శాతం ఫీజులు పెంచుతుందని, కరోనా తర్వాత దీన్ని 50 శాతం వరకు పెంచిందని తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరం కూడా స్కూల్ ఫీజులు 30 నుంచి 50 శాతం వరకు పెంచడం ఏమిటని స్కూల్ యాజమాన్యాన్ని ప్రశ్నించారు. స్కూల్ యాజమాన్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

హయత్‌నగర్‌లో డిప్యూటీ మేయర్ పర్యటన

డిప్యూటీ మేయర్ శ్రీలతకు
వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

హయత్‌నగర్, ఫిబ్రవరి 15 : హయత్‌నగర్ డివిజన్ లోని కమలానగర్ కాలనీలో జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి, కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కేశవ్ హేమంత్ పాటిల్‌తో కలిసి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలోని పలు వీధుల్లో ధ్వంసమైన బీటీ రోడ్లను వారు పరిశీలించారు. కమలానగర్ మహిళల సంక్షేమ సంఘం సభ్యులు, సీనియర్ సిటిజన్ సభ్యులు, సంక్షేమ సంఘాల భవనం నిర్మాణం కోసం డిప్యూటీ మేయర్‌కు, జోనల్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. కాలనీలోని గ్రంథాలయంలో డే కేర్ సెంటర్, చిన్న పిల్లలకు వ్యాక్సినేషన్, కాలనీవాసుల అవసరాలకు ఉపయోగించడంతో డేకేర్ సెంటర్‌కు వచ్చే మహిళలకు ఇబ్బందిగా మారుతుందని కాలనీవాసులు వారికి వివరించారు. కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వెల్లడించిన సమస్యల్నింటిని పరిష్కరించాలని, శివారులో ఉండడం వల్ల మౌలిక వసతుల కొరత చాలా ఉందని, డివిజన్ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి చర్యలు తీసుకోవాలని డిప్యూటీ మేయర్‌కు, కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి విన్నవించారు. డిప్యూటీ కమిషనర్ యాదయ్య, శానిటేషన్ డీఈ నీలిమ, ఏఈ హేమునాయక్, బండారి భాస్కర్, గంగని శ్రీను, కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, పూలమ్మ పాల్గొన్నారు

నైపుణ్యం గల విద్యార్థులకు ప్రోత్సాహం

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ
చేసిన హెచ్ఎం కవిత, రాజశేఖర్

కందుకూరు ఫిబ్రవరి 15: నైపుణ్యం గల విద్యార్థులకు ప్రోత్సాహం ఉంటుందని ల్యాబ్‌ఇన్‌ఫ్రేటెక్ సాఫ్ట్‌వేర్ సంస్థ డైరెక్టర్ రాజశేఖర్ తెలిపారు. కందుకూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శనివారం బ్యాగులు పరీక్ష ప్యాడ్లు ఉచితంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా హెచ్ఎం కవితతో కలిసి మాట్లాడుతూ సృజనాత్మకంగా చదివిన విద్యార్థులకే భవిష్యత్తు ఉంటుందని విద్యాపరంగా పోటీ తత్వంతో రాణించాలని తెలిపారు. భవిష్యత్తులో పోటీ విపరీతంగా ఉంటుందని దానికి అనుగుణంగా విద్యార్థులు ఇప్పటినుంచి సిద్ధం కావాలన్నారు. చదువుకు పేద, ధనిక అనేది అడ్డు రాదని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులే ఉన్నతంగా రాణిస్తారని నేటి సమాజంలో ఎలాంటి ఒడిదుడుకులైన తట్టుకునే శక్తి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకే ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జగన్, జిల్లా కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ కృష్ణ ,జిల్లా బాలిక విద్య ప్రత్యేక అధికారిని సుజాత, సాఫ్ట్‌వేర్ సంస్థ సీనియర్ అధికారులు కీర్తి , ప్రొఫెసర్ డాక్టర్ జగన్‌శ్రీనివాస్ రెడ్డి , రాజశేఖర్ , మాధవ్ ,మహీధర్, సతీశ్, గోవింద్, అనిల్ కుమార్, కీర్తి, సీనియర్ ఉపాధ్యాయులు కవి, రచయిత గోపాల్ ,లక్ష్మీదేవి ,పుష్ప ,చంద్రకళ, జ్యోతి పాల్గొన్నారు.

క్షయవ్యాధి నిర్మూలనకు కృషి

సైదాబాద్ ఫిబ్రవరి 15: క్షయవ్యాధి నిర్మూలనకు మిధాని అచంచలమైన కృషి చేస్తుందని మిధాని సంస్థ ఇన్‌చార్జి మేనేజర్ గౌరీ శంకర్ రావు అన్నారు. కాంచన బాగ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారత రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ మిధాని, దేశానికి రక్షణ రంగంలో భద్రత కల్పించడంలో నాణ్యతతో కూడిన పరికరాలను అందిస్తూ, దేశానికి మెరుగైన ఫలితాలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా అనేక కార్యక్రమాలతో సమాజానికి సేవ చేస్తుందన్నారు. మిధాని కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) నిధులను ఆరోగ్యం, పోషకాహారం, విద్య, నైపుణ్య అభివృద్ధి రంగాలలోని ప్రాజెక్టులకు కేటాయించామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని క్షయ వ్యాధి విభాగానికి చెందిన ప్రభుత్వ అధికారాల అభ్యర్థన మేరకు క్షయ వ్యాధి ముందుగా గుర్తించడానికి ఉపయోగపడే రూ.16.55 లక్షల తో అధునాతన యంత్రాన్ని రాష్ట్ర అధికారులకు అందించామని తెలిపారు. మిధాని మానవ వనరుల నిర్వహణ జనరల్ మేనేజర్ రామకృష్ణ రావు, ఆర్థిక, అకౌంటింగ్ జనరల్ మేనేజర్ మదుబాల, మానవ వనరుల నిర్వహణ అదనపు జనరల్ మేనేజర్ హరికృష్ణ, సీనియర్ మేనేజర్ ఎ.ఆర్. రష్మి, క్షయ వ్యాధి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం, రాష్ట్ర క్షయ వ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ చయా దేవి పాల్గొన్నారు.

ప్రహరీని కూల్చివేసిన గుర్తుతెలియని వ్యక్తులు

కూల్చివేసిన ప్రహరీ

మన్సూరాబాద్, ఫిబ్రవరి 15: కాలనీలోకి గుంపులు గుంపులుగా గుర్తుతెలియని వ్యక్తులు 50 మంది ప